మిట్స్‌లో యన్‌సిసి క్యాడర్ సెలక్షన్స్

విశాలాంధ్ర - మదనపల్లి : ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదన పల్లి మిట్స్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యన్.సి.సి క్యాడెట్స్ సెలెక్షన్స్ కళాశాల ప్రాంగణం లో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఎంపికలకు కళాశాల నందు బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులు కు నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఇందులో చిత్తూర్ నుంచి 35 ఆంధ్ర బెటాలిన నుంచి సుభేదర్ మేజర్ బఫ్నేట్, పర్మనెంట్ ఇంస్ట్రుక్టర్స్ మహేష్ మరియు గణేష్ ఆద్వర్యం లో ఈ ఎంపికలు జరిగినాయని, ఇందుకు సుమారు 100 మంది విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరైనట్లు, ఇందులో దేహదారుఢ్య పరీక్షలు మరి యు పరుగు పం ద్యాలు నిర్వహించారని ఆయన అన్నారు. ఇందులో 48 మంది ని ఎంపిక చేసిన ట్టు ఇందు లో 19 మంది బాలికలు 29 మంది బాలురు ఉన్నట్లు ఆయన అన్నా రు. ప్రతిభ కనపరిచిన క్యాడెట్స్ ను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్ అభినందనలు తెలియజేసారు.

సురక్షతో మెరుగైన వైద్యం మరింత చేరువ



విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం మరింత చేరువైందని గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్‌నాయకులు దుద్దేల వెంకటచంద్ర మోహన్‌రెడ్డి (బాబురెడ్డి) పేర్కొన్నారు. మంగళవారం సురక్ష వైద్య శిబిరం మండల పరిదిలోని హనుమనగుత్తి గ్రామంలో నిర్వహిం చారు. ప్రత్యేక వైద్యులు డా.కల్పన, డా.జ్యోతిష్‌తో పాటు స్థానిక పీహెచ్‌సీ వైద్యులు డా.నాగార్జున, పద్మావతి, జ్యోత్స్న పాల్గొని సుమారు 300 మందిని పరీక్షించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే వైద్య సేవలను ఇళ్ల వద్దకే తేవడం జరిగిందన్నారు. కాగా కార్యక్రమాన్ని మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు ఎంపీడీవో రంతుల్లయ్య పర్యవేక్షించగా కార్యక్రమంలో ఏఓ త్రిమూర్తి రెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ ఇసి గంగిరెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: దివంగతనేత, పులివెందుల మాజీ ఎంపీపీ డాక్టర్ ఇసి గంగిరెడ్డికి మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఇసి గంగిరెడ్డి తృతీయ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన సమాధి వద్ద కుమార్తె, ముఖ్యమంత్రి జగన్ సతీమణి వైఎస్ భారతిరెడ్డి, వైసీపీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఇసి గంగిరెడ్డి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని వారు భగవంతుడిని ప్రార్థించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఒక అద్భుత కార్యక్రమం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగనన్న ఆరోగ్య సురక్ష ఒక అద్భుత కార్యక్రమం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలను గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేసేయన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఆయా రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలను సమూలంగా మార్చి వేశారన్నారు. జగనన్న అమ్మ ఒడి విద్యా దీవెన వసతి దీవెన పథకాలను మెరుగ్గా తీర్చిదిద్దారన్నా రు. వైద్యరంగంలో కనీ విని ఎరుగని రీతిలో 50 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే వెళ్లి ప్రజలకు వైద్యం చేసే పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే పి.రవి రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతూ 2022 - 23 సంవత్సరానికి సంబంధిత విద్యార్థులు మార్కులు అత్యధిక పొందిన ముగ్గురికి వర్క్స్ ఎలక్ట్రికల్ ఆటోమొబైల్ సంస్థ యాజమాన్యం వేమిరెడ్డి బ్రదర్స్ బహుమతులు నగదు అందుచేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భం గా 20 -23 సంవత్సరానికి సంబంధిత విద్యార్థులమహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలుర పాఠశాలకు చెందిన ధనుంజయ 600/565 మార్కులు సాధించిన మొదటి బహుమతిగా రూ.35 వేల విలువచేసే ఎలక్ట్రికల్ సైకిల్ అందజేశారు మండల పరిధిలోని చిన్న చెప్పలి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎస్ బాలాజీ రెడ్డి 600/561 మార్కులు సాధించి రెండవ బహుమతిగా రూ.10, 000/- నగదు అందజేశారు. కాగా పెద్ద చెప్పలి ప్రభుత్వ పాఠశాలకు చెందిన జగదీశ్వర్ రెడ్డి 600/ 558 మార్కులు సాధించి తృతీయ బహుమతి రూ.5 వేల నగదును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా వర్షుల అధికారిని సుభాషిని, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి జడ్పీటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజోళు శ్రీనివాసరెడ్డి మహమ్మద్ సాదిక్ డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి అర్టికల్చర్ రాష్ట్ర సభ్యుడు ప్రసాద్ రెడ్డి జిల్లా వర్క్ బోర్డు సభ్యుడు షేక్ షాషావలి వార్డ్ కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గొంతు కోసుకుని యువకుడు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -మదనపల్లి: కుటుంబ కలహాలతో ఓ యువకుడు గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పట్ట సంఘటన మంగళవారం కర్ణాటక సరిహద్దులోని రాయల్పాడు వద్ద జరిగింది. ఇందుకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రొంపిచర్ల మండలం, గానుగ చింతకు చెందిన చిన్న మల్లయ్య కుమారుడుటి మురుగప్ప 30, కర్ణాటకలోని బురకపల్లి లోని తన అత్తగారి ఇంటిలో ప్రసవించిన భార్య బిడ్డలను చూడడానికి మంగళవారం సాయంత్రం వెళ్ళాడు. అప్పటికే మద్యం తాగి ఉండడంతో అత్తగారు మురుగప్పను మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన మురుగప్ప కత్తితో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు బాధితున్ని చికిత్సల నిమిత్తం 108 వాహనంలో రాయలపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతన్ని మెరుగైన వైద్యం కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రధాన తప్పి కోలుకుంటున్నాడు. ఘటనపై రాయల్పాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తర కార్యక్రమం

ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఆరోగ్య వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నకాశ్ వీధి పెద్ద దర్గా (అమీన్ పీర్ దర్గా) ప్రాంత సమీపంలోని ఖాళీ ప్రదేశ మైదానంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మండి బజర్, బళ్లారి రోడ్డు, అబ్దుల్ నబీ స్ట్రీట్, ఖలీల్ నగర్, నకాశ్ ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 2వ క్యాంపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి పేదవాడికి వైద్యం కూడా వారి గడపకు అందించాలనే ఆలోచనతోనే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఆలోచనలో భాగంగానే, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎవరికి ఆలోచన లేనివిధంగా ఈరోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేసి వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని పేదల ఇంటి ముందుకే రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, గృహసారథులు, వారందరూ కూడా గత 15 రోజుల నుండి ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని అక్కడే వారి ఇంటి వద్దనే బ్లడ్ ప్రెషర్, షుగర్ లను పరీక్షించి అక్కడే వారికి టోకెన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలకు సంబంధించి మరి ఎక్కడైనా అర్బన్ హెల్త్ సెంటర్ ఉందో ఆ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంతంలో ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కడప నియోజక వర్గంలో నాగరాజు పేటకు సంబంధించి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంతంలో మొదటి క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపును తనతోపాటు నగర మేయర్, మున్సిపల్ కమిషనర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున మహిళలు రావడం జరిగిందని వారందరికీ ఆరోగ్య రక్షనే ప్రభుత్వ ధ్యేయంగా అని బాధ్యత వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నగర అధ్యక్షులు నరపు రెడ్డి సుబ్బారెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్ భాష తోపాటు మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణా రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, యువనాయకుడు ఎస్. బి. అహమ్మద్ బాషా, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, సుబాన్ బాషా, చాక్లెట్ గౌస్, పవర్ అల్తాఫ్, రిజ్వాన్, కార్పొరేటర్లు అరీఫుల్లా, జహీర్, అక్బర్ అలీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ రంగస్థల నటుడు జయ దేవ వర్మ మృతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : ప్రముఖ రంగస్థల నటుడు, కళాకారుడు ఆర్ వి జయదేవర్మ (64)మంగళవారం తెల్ల వారుజామున నాలుగు గంటలకు మృతి చెందారు. వర్మ వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు ప్రవర్తిరీత్యా నాటక కళాకారుడు. 12వ ఎటనే నాటక రంగంలో ప్రవేశించి ఇప్పటివరకు3000 ప్రదర్శనలు ఇచ్చారు. వీరు ధరించిన పాత్రలు సత్య హరిచంద్ర,మహిషాసుర మర్ధని, మాయాబజారు, పల్నాటి యుద్ధం మొదలయివి. హైదరాబాద్ కర్నూలు ,తిరుపతి నెల్లూరు, అనంతపురం మొదలైన పట్టణాలలో ని పరిషత్తు నాటకాలలో పాల్గొని అనేక బహుమతులు పొందారు.ప్రముఖులచే ప్రశంసలు పొందారు. వీరి మృతి పట్ల జిల్లా రచయితల సంఘ కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం నటులు చంద్రశేఖర్ రాజు,కంభం పాములేటి తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

జగనన్నతోనే ప్రజారోగ్యం సురక్షం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర ప్రజలకు జగనన్న తోనే ఆరోగ్యం సురక్షితమని దాంతో ఆరోగ్యాలు బాగుంటాయని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండలంలోని చింతరాజు పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు భరోసా కలిగేలా ఎమ్మెల్యే వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సభా వేదిక వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలను అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట మండల వైసీపీ యువ నాయకులు బొడ్డే రమణానాయుడు, సిద్ధవటం మార్కెట్ కమిటీ కాబోయే వైస్ చైర్మన్ రాసాల నరసింహనాయుడు (పుల్లారెడ్డి), ఒంటిమిట్ట మండల వైసీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, ఒంటిమిట్ట మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కట్టా నారాయణ, రాసాల కదిరయ్య నాయుడు, రాసాల ఎర్రయ్య నాయుడు, ఒంటిమిట్ట పీహెచ్‌సీ డాక్టర్ హిమశ్వేత, చింతరాచపల్లె సర్పంచ్ బొడ్డే నారాయణమ్మ, పెద్దఎత్తున ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-పీలేరు: కంప్యూటర్ కోర్సులు చేసే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన కలికిరిలోని ఉర్దూ అకాడమీ కేంద్రం లో కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన శిక్షకులతో మాట్లాడి కంప్యూటర్ శిక్షణా తీరును అడిగి తెలుసుకున్నారు. మూడు నెలల కోర్సు పూర్తి చేసిన వారికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని, అలాగే ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షకులు క్రమం తప్పకుండా ఉర్దూ అకాడమీ కేంద్రాలకు హాజరై కంప్యూటర్ శిక్షణ తీసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే కేంద్రంలోని ఫ్యాకల్టీలకు తెలిపి నివృత్తి చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 కేంద్రాల్లో ఈ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. యువత ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల సహాయంతో పీలేరు నియోజకవర్గంలోనూ జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి వందలాది మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఉర్దూ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని , ఉర్దూ అకాడమీ సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఇన్చార్జి నాజియా, సిబ్బంది పాల్గొన్నారు.

నిరాహారదీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : 21వరోజు నిరాహార దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు శివాలయం కూడలిలో 21వరోజు 200మందితో నిరాహార దీక్షలు నేటి నిరాహారదీక్షలో మాజీ ఎమ్మెల్సీ ఐచ్చుల పుల్లయ్య గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి గారు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చౌడం వెంకటకొండయ్య గారు, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు , మాజీ కౌన్సిలర్లు రామసంజీవరెడ్డి, తలారి పుల్లయ్య, యర్రన్న, వద్ది బాలుడు , శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, మాజీ సర్పంచ్లు వెలువలి ప్రతాపరెడ్డి, కాకిరెనిపల్లె మార్తల లక్ష్మీనారాయణరెడ్డి, సోములవారి పల్లె సాంబశివుడు, తాళ్లమాపురం మాజీ ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, రాజుపాలెం మండల మాజీ అధ్యక్షులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, గోపవరం లక్ష్మణ్, రమణ, అంజి, నాయకులు నక్కలదిన్నె రమణారెడ్డి, రేగళ్లపల్లె భాస్కరరెడ్డి, చౌటపల్లె రమణారెడ్డి, చీమల రాజశేఖరరెడ్డి, చౌడూరు వీరుడు, కట్టమీది మోహనరెడ్డి, గూడా మల్లిఖార్జున, జిసి పుల్లయ్య, సొద్దలదిన్నె దస్తగిరి, రాచమల్ల శ్రీనివాసులరెడ్డి, మైనార్టీ నాయకులు బేపారి గౌస్ బాషా, గఫార్, అబ్దుల్ రసూల్, ఖదిర్ గారు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలను వారు తనిఖీ చేసి విద్యార్థుల హాజరు పట్టిక తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి పై ఆరా తీశారు. ఏ రోజుకు ఆ రోజు తాజా కూరగాయలు నిత్యవసర సరుకులు ఆకుకూరలు సరఫరా చేసే విధంగా చూడాలని ప్రిన్సిపల్ విజయ కుసూచించారు. పాఠశాల లో నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని తాను మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చి విద్యార్థులకు శుద్ధినీటి జలాన్ని అందించే విధంగా చూస్తానని సుదర్శన్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. పాఠశాలలో చెడిపోయిన ఫ్యాన్లను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావడానికి తన సొంత నిధులు వెచ్చిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. డార్మెటరీ సౌకర్యం లేదని విద్యార్థులు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా పాఠశాలలోనే నిర్మాణ దశలో ఉండి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పూర్తిచేశాలా చూస్తామన్నారు. క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేసే విధంగా శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి,లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో వేల మందికి ఉపాధి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మంది కార్మికుల లబ్ధి పొందుతారని వారికి ఉపాధి దొరుకుతుందని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనల వల్ల, వైసీపీ చేతకానితనం వల్ల కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి కావడం లేదని విమర్శించారు. గతంలో టిడిపి, ఇప్పుడు వైసీపీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దగ్గర మోకరిల్లడం వల్లనే ఆంధ్రప్రదేశ్ కు మరియు కడపకు రావాల్సిన స్టీల్ ప్లాంట్ నిర్మాణం జాప్యం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఒకటే గుర్తించాలని కడపకు స్టీల్ ప్లాంట్ కావాలన్నా, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా రావాలన్నా అది ఒక కాంగ్రెస్ తో సాధ్యమని ఆయన తెలియజేశారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ పూర్తయితే రాయలసీమ జిల్లాలోని కార్మికులకు ప్రత్యక్షంగా 20,000 మందికి పరోక్షంగా 20,000 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. అదేవిధంగా ఆ స్టీల్ ప్లాంట్ ఆధారంగా ఎంతో మంది ట్రాన్స్పోర్టేషన్ చేసే వర్కర్లకు లారీ డ్రైవర్లకు ఉపాధి దొరుకు తుందని ఆయన పేర్కొన్నారు.కడప నగరం లో స్టీల్ ప్లాంట్ సాధనకై ఈనెల 6వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు లికడప ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతోర్యాలీని నిర్వహిం చడం, ఆర్డీవో కార్యాలయం దగ్గర ఒక కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు కానీ, కార్మికులు కానీ ఈ ర్యాలీలో పాల్గొని స్టీల్ ప్లాంట్ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పెనుబాల విక్కి, హబీబుల్లా, రాజశేఖర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన ఇచ్చే ప్రభుత్వానికి చల్లని దీవెనలు అందించండి: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పేద ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం ఆలోచించే, సుపరిపాలన అందించే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...28/2 డివిజన్ కార్పొరేటర్ షేక్ అరీఫుల్లా ఆధ్వర్యంలో సచివాలయం-2 పరిధి లోని మండి బజార్‌లోని వాసవి అపార్ట్మెంట్స్ నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను పర్యటన సందర్శిం చారు.1 25 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్ర మానికి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 28/2 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ అరీఫుల్లా, కాలనీవాసులు, అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకు రాగా వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ షేక్ అరీఫుల్లా, ఇతర కార్పొరేటర్లు సూర్య నారాయణ,బాల కృష్ణా రెడ్డి,అలి అక్బర్, నగర వైసిపి అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ తోటా కృష్ణ, నాయకులు సుబాసన్ బాషా, చెక్లెట్ గౌస్, జిలని, రాజా, ముసా సెట్,జాబిర్ హుస్సేన్, షబ్బీర్, మనోజ్ కుమార్, నాయకురాళ్లు టివి సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, రాధ విజయకుమారీ కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా జనసేన సైనికులకు వరం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందు చూపుతో వ్యవహరించి జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి వరం లాంటి ప్రమాద బీమాను సౌకర్యం కల్పించారని జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిడికాయల యార్డు సమీపంలో ఉన్న జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ తాతంశెట్టి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన వివిధ ప్రమాద బీమా సౌకర్యాలు ఏ పార్టీ పెట్టలేదన్నారు. జనసేనపార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం నుండి ఐదు మందికి చెక్కులు మంజూరు అయ్యాయన్నారు. క్రియాశీలక సభ్యత్వం పొంది ప్రమాదంలో దెబ్బతిన్న వారికి ఐదు మందికి ప్రమాద బీమా చెక్కుల రూపంలో అందించామన్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా వస్తుందన్నారు. ఇటువంటి సదుపాయం ఏ పార్టీలో లేదన్నారు.జనసేన పార్టీ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.జనసేన పార్టీ కడప ఇన్చార్జి సుంకర శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ముకరం చాంద్, పగడాల వెంకటేష్, గంధంశెట్టి దినకర్ బాబు, జోగినేని మణి, నియోజకవర్గ ఇన్చార్జి బొనాసి వెంకటసుబ్బయ్య, ముద్దపోలు రామసుబ్బయ్య, దాసరి వీరేంద్ర, వరకూటి నాగరాజు, నగిరిపాటి మహేష్, ముత్యాల కిషోర్ కుమార్, పగడాల చంద్రశేఖర్, కనుపర్తి శంకరయ్య, బీదం నవీన్ కుమార్, శ్రీకారం ప్రకాష్, ఉత్తరాది శివకుమార్, నల్లంశెట్టి యానాదయ్య, జనసేన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొని చెక్కులు అందజేసి భరోసా కల్పించారు.

ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె: ప్రతి ఇంటినీ,ప్రతి కుటుంబాన్ని,ప్రతి వ్యక్తిని ఆరోగ్య పరంగా సురక్షితంగా ఉంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య లు పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని అనంతపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి,ఎంపిటిసి సమరసింహారెడ్డిల తో కలిసి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ లక్ష్యమన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలనే తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదన్నారు. ప్రతి మనిషికి జీవితంలో ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ప్రజలు ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలరన్నారు. నేడు ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల జబ్బులకు మెరుగైన వైద్యం అందించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం అంగన్వాడి వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి పిల్లలకు అందించే పౌష్టికాహారం పై అంగన్వాడీ సిబ్బందితో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఉదయ్ శంకర్ రాజు,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంటిసిలు లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు రెడ్డయ్య, రాచరాయుడు, ఓబులేసు, ఈ వో పి ఆర్ డి పట్నాయక్, కోనంపేట, దేవలంపల్లె పిహెచ్ స్సి వైద్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ప్రజారోగ్యాన్ని కాపాడండి
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ప్రస్తుత వర్షాల నేపథ్యంలో పురపాలిక పరిధిలోని అనేక ప్రాంతాలు బురదమయమై దోమలు వృద్ధి చెందుతున్నాయని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా దోమల సంచారం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండు వెనుక వున్న అపరిశుభ్రత కారణంగా దుర్వాసన వెదజల్లుతూ ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ పురపాలిక అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఆర్టీసీ బస్టాండులోని మురుగుదొడ్లు అధ్వాన్నంగా ఉన్న విషయాన్ని సీపీఐ స్థానిక నాయకులు పలు దఫాలు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేదన్నారు. వలసపల్లె రస్తాలోని కటికబజారు వీధిలో నిల్వ నీటిని తొలగించాలని అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేదన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన హైవే రోడ్డు ముఖ్యంగా కడప రోడ్డులో మురుగు కాలువలు నిర్మించని కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండి దుకాణ దారులకు, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఆయన గుర్తు చేశారు. వెంటనే ఇక్కడ మురుగుకాలువలు నిర్మించాలని పట్టణ పరిశుభ్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జమ్మలమడుగు నియోజక వర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి భవానీ శంకర్ మైనుద్దీన్, ఓబులరెడ్డి, నాగేంద్ర, రాఘవ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కూలిన మిద్దె.. నివాసితులకు గాయాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని 11వ వార్డులో షేక్ మాబున్నికి చెందిన మట్టి మిద్దె మంగళవారం ఒక్కసారిగా కూలడంతో ఇంటిలోనే ఉన్న మాబున్ని స్వల్ప గాయాలకు గురైంది. ఇటీవల కురిసిన వర్షాలకు పాత మిద్దె పూర్తిగా కుప్పకూలింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యూసఫ్, కమీషనర్ పగడాల జగన్నాథ్, కౌన్సిలర్లు కోకోకోలా గౌస్, పెన్నారశీద్ అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. చైర్మన్ సెల్‌ఫోన్ ద్వారా మండల తాహసీల్దార్ నాగేశ్వరరావుతో చర్చించారు. తక్షణ సాయం కింద తాహసీల్దార్ రూ.5వేల చెక్కును బాధిత కుటుంబానికి మంజూరు చేశారు. కాగా చైర్మన్ వెంట కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ ఉన్నారు.

క్షతగాత్రులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నడిఊరు వినాయకుడి నిమజ్జన సమయంలో ప్రమాదవశాత్తు గాయపడి ప్రొద్దుటూరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డా. సుధీర్‌రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. చికిత్సలపై ఆసుపత్రి వైద్యులతో చర్చించారు. వైద్యానికి అయ్యే ఖర్చును ఉత్సవ కమిటీ నిర్వాహకులు భరిస్తుండగ ఎమ్మెల్యే కూడా కొంత మొత్తాన్ని అందజేసినట్లు సమాచారం. గాయపడిన వారు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు ఉత్సవ కమిటీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే క్షతగాత్రులకు అభయం ఇచ్చారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని త్వరగా కోలుకొని ఆరోగ్యవంతులుగా తిరిగి వస్తారని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. కాగా ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్య నారాయణరెడ్డితో పాటు వైసీపీ నాయకులు కెవి సుబ్బారెడ్డి, సతీష్‌రెడ్డి, బాబురెడ్డి ఉన్నారు.

ప్రతి పేద కుటుంబానికి ఖరీదైన వైద్యం: ఆర్డీవో

విశాలాంధ్ర-పులివెందుల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి పేదకుటుంబానికి ఖరీదైన లభిస్తుందని ఆర్డీవో వెంకటేసులు పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరులో మంగళవారం ఎంపీడీఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరానికి సంబంధించిన విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సుమారు ఏడు రకాల వైద్యసేవలు అందిస్తారన్నారు. బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూడా సురక్ష కార్యక్రమం ద్వారా ఉత్తమ సేవలందిస్తారన్నారు.ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలున్న వారు క్యాంపునకు హాజరుకావాలి

విశాలాంధ్ర-లింగాల: అనారోగ్య సమస్యలున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపునకు హాజరయ్యేలా చూడాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. లింగాల మండలం బోనాల గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుపై సిబ్బందితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం బోనాల ఉన్నత పాఠశాల ఉదయం 8.30గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుందని, క్యాంపునకు అనారోగ్య సమస్యలున్న వారు వచ్చి సద్వినియోగం చేసుకునేలా వాలంటీర్లు, వారి పరిధిలోని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇప్పటి వరకు 172 మందికి టోకెన్లను అందజేశామన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సిద్దవటం: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రంగలక్ష్మీ తెలిపారు. స్థానిక పి. హెచ్సీలో మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ప్రజలు విష జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నివాస గృహాల చుట్టుపక్కల నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని వైద్యాధికారిణి అన్నారు. ఈనెల 5వ తేదీన వంతాటిపల్లెలో జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొనాలని తెలిపారు.

భూకుంభకోణంలో కేసు నీరుగార్చేందుకు కుట్ర: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ఇటీవల పులివెందుల ప్రాంతంలో చోటు చేసుకున్న వందలాది ఎకరాల భూకుంభకోణం వ్యవహారంలో కేసును నీరు గార్చేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని బిటెక్ రవి ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూకుంభకోణంపై తాము కూడా టీడీపీ తరుపున పత్రికల ద్వారా తెలియజేశామన్నారు. కానీ ఈ భూకుంభకోణం కేసు ఒక నాటకీయ పరిణామం చోటు చేసుకుందని ఆరోపించారు. సాధ్యమైనంత వరకు ఇలాంటి కుంభకోణం విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేయించాల్సి ఉందన్నారు. ఈ కేసులో ఆర్డీవో ఫిర్యాదు చేసినా డీఎస్పీ అంగీకరించలేదన్నారు. కలెక్టరే స్వయానా ఫోర్జరీ అని తేలిసిన తర్వాత కేసును మమ అనిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. లింగాల మండలం దొండ్లవాగు గ్రామం వైసీపీకి చెందిన విద్యానందరెడ్డి తాను లక్షలాది రూపాయలు లంచమిచ్చి మోసపోయానని చెప్పించి కేసు నమోదు చేయించారన్నారు. విద్యానందరెడ్డి కేసు పెడితే రిమాండ్ రిపోర్ట్‌లో అంతటా నిత్యానందరెడ్డి అని ఉందన్నారు. మరి ఈ నిత్యానందరెడ్డి ఎవరో ఇంత వరకు పోలీసులు స్పష్టంచేయలేదన్నారు. నిత్యానందరెడ్డి పేరు ఎందుకు రాశారో పోలీసులే సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. అంటే రెండు మూడు నెలల తర్వాత వారు బయటకు రాగానే బాధితులను ఒప్పించి లోక్ అదాలత్‌లో కేసు కొట్టివేయించే కుట్ర జరుగుతోందన్నారు. ఈ భూకుంభకోణంలో శీను అతనిపై మాత్రమే కేసు పెట్టారని, అయితే సెక్షన్ ప్రకారం వర్తించదుకనుక తిరిగి కలెక్టరు సీరియస్ కావడంతో మరో ముగ్గురు అధికారులను కేసులో చేర్చారన్నారు. రేపుపొద్దున రాజీప్రయత్నాలు సాగించి కేసును మమ అనిపించేందుకు అధికారపార్టీ యంత్రాంగం సిద్దమైందన్నారు. అయితే అంబకపల్లెలో ఇటీవల కాలంలో జరిగిన హత్య కేసులో మొత్తం 6మందిపై పోలీసులు కేసు నమోదు చేశారని, ఇందులో ముగ్గురిని అరెస్టు చేశారని, మరో ముగ్గురిని ఇంత వరకు ఎందుకు అరెస్టు చేయలేదని బిటెక్ రవి ప్రశ్నించారు. కావున భూకుంభకోణమంగా రాజీయ కుట్రలో సాగుతోందని వెల్లడించారు. అదే రెవెన్యూ అధికారులు కేసునమోదు చేస్తే భూకుంభకోణం వంటి విషయాలలో న్యాయం జరుగుతుందన్నారు. అలాగే ఈ భూకుంభకోణంలో ఎవరైనా సామాన్యులు మోసపోయి ఉంటే అటువంటి వారికి భూమి అప్పగించేందుకు టిడిపి తరుపున న్యాయం పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. కావున ఇప్పటికైన భూకుంభకోణంలో రాజకీయ డ్రామాలు ఆపి వాస్తవ విషయాలు పరిగణలోకి తీసుకుని కేసు నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- చెన్నూరు: ప్రభుత్వం అందించే ఏ పథకం తీసుకోవాలన్న ముందు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, అందు కోసమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేం దుకు స్పెషలిస్ట్ డాక్టర్లను మి గ్రామానికి రప్పిస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ సభా భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో 5వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఏ గ్రామానికి ఆ గ్రామ సచివాల య పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సురక్ష కార్యక్రమం గ్రామంలోనే జరుగుతుందని, సచివాలయ నికి ఒకరోజు కార్యక్రమం జరుగుతుం దన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగ పరుచుకోవాలని స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తున్నా రని కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న)దిలీప్ రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామ మూర్తి, రఘురామిరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ వారిష్, ఈవో పి ఆర్ డి సురేష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ, ఏఈ రామలింగారెడ్డి, ఏపీఎం గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు అచ్చువెల్లిలో జగనన్న సురక్ష ప్రోగ్రామ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం అచ్చువెల్లి గ్రామంలో బుధ వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ మేరకు అచ్చువెల్లి సచివాలయ పరిధిలో నిర్వహించను న్న జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి బిపి, షుగర్ వ్యాధులకు సంబంధించి దాదాపు 200 మందిని గుర్తించామన్నారు. వీరికి వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందుల ను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు సతీష్‌కుమార్, జగదీష్, సచివాలయ సెక్రటరీలు ప్రసన్న, అజయ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వైద్య సేవలు: ఎంపీపీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని నేలటూరు గ్రామ పంచాయతీ లోనే జగనన్న సురక్షిత నిర్వయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రహాసన్ రెడ్డి, మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, స్పెషలాఫీసర్ నర సింహారెడ్డి తాహశీల్దార్, స్వర్ణ దేవి, ఎంపీడీవో వెంగమునిరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్ష వహించిన సర్పంచ్ భార్గవి ఈ సమావేశఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం వైద్యాధికారులు, మల్లేష్, ఝాన్సీ, సంపత్, వైఎస్ఆర్సిపి మైదుకూరు మార్కెట్ యార్డ్, డైరెక్టర్ భర్త మన్యం శంకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి సాకార పరపతి సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, వెంకట్రారామిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు, పుష్ప రాజ్ రమణమ్మ హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో నిర్ణయాత్మకశక్తిగా కాంగ్రెస్‌పార్టీ: వేలూరు

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మకశక్తిగా ఎదుగుతుందని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అనిశ్చితి నెలకొందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా రూపొంచిన అంశాలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అప్పటి యుపిఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, రాయసీమ, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధి కోసం బుందేల్‌కండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ, దుగరాజపట్నం ఓడరేవు, కడపకు ఉక్కు పరిశ్రమతో పాటు మరిన్ని అంశాలు రూపొందించారన్నారు. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి వంటి అగ్రశ్రేణి నాయకుల ఆధ్వర్యంలో ముమ్ముందు కాంగ్రెస్‌పార్టీలో చేరడానికి నరంజామా సిద్దంచేసుకున్నారన్నారు. దీని బట్టి చూస్తే రాబోవు ఎన్నికలల్లో సాధ్యమైనంత వరకు విజయం సాధిస్తామని, లేని పక్షంలో నిర్ణయాత్మకశక్తిగా ఎదుగుతామని శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపాల్‌రెడ్డి, రమేష్, మహేంద్రలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేకహోదా సాధ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్‌పార్టీతోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా సాధ్యమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, వైసీపీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారడంతో ఇంత వరకు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విభజన అంశాలు నెరవేరలేదన్నారు. అప్పటి యుపిఎ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లు ప్రత్యేక హెూదా ప్రకటించిందన్నారు. అదే సమయంలో అప్పటి ప్రతిపక్షపార్టీ బిజెపి ఓ అడుగు ముందుకేసి తాము అధికారంలోకి రాగానే ఏపీకి పదేళ్లపాటు ప్రత్యేకహెూదా ఇస్తామని ప్రకటించా రన్నారు. ఇదే విషయాన్ని అప్పటి ఎన్నికల సందర్భంగా తిరుమల వెంకన్న సన్నిదిధలో ప్రస్తుత ప్రధాని మోదీ ప్రకటించారన్నారు. కానీ ఆహామీలన్ని గాలికొదలేసి ఆంధ్రప్రదేశ్‌ను బిజెపి ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం ఒక్కటంటే ఒక్కటి కూడా విభజన అంశాలపై దృష్టి సారించలేదన్నారు. విభజన అనంతరం టిడిపి, ప్రస్తుత వైసీపీ రెండు ప్రభుత్వాలు విభజన అంశాలకు తిలోదకాలిచ్చాయన్నారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జూడో యాత్ర సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన సందర్భంగా స్పష్టమైన హామీనిచ్చారన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేకహెూదాపైనే తొలిసంతకం చేస్తానని రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

నిత్యావసర వస్తువులు అందజేత

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో వర్షాల ధాటికి ఇటీవల అబ్బిగాళ్ల కిట్టయ్య అనే వ్యక్తి మిద్దె కూలిన సంగతి తెలిసిందే. మంగళవారం వైసీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వగ్రా డేవిడ్ సౌజన్యంతో నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యానారా యణరెడ్డి, వగ్రా డేవిడ్ మాట్లాడుతూ కిట్టయ్యను అన్ని విధాలుగా ప్రభుత్వం వైపు నుండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పక్షాన నూతన పక్కా గృహం మంజూరుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

స్కూల్ వ్యాన్ బోల్తా

- తప్పిన పెనుప్రమాదం
- విద్యార్థులకు స్వల్ప గాయాలు
- యాజమాన్యం తలబిరుసు సమాధానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని జీవనజ్యోతి ప్రైవేటు పాఠశాలకు చెందిన వ్యాన్ బోల్తా పడి అందులోని కొంత మంది విద్యార్థులు స్వల్ప గాయాలకు గురైన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. స్కూల్ వ్యాన్ వీరపునాయునిపల్లె మండలం ఎలంకూరుపల్లె గ్రామం నుండి విద్యార్థులను ఎక్కించుకొని ఎర్రగుంట్లకు వస్తున్న నేపథ్యంలో ఎలంకూరుపల్లె-తుమ్మలపల్లె గ్రామాల మధ్య బోల్తా పడింది. వ్యాన్‌లో 12 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. వ్యాను ఒక్కసారిగా నీటిగుంటలోకి ఒరిగి పల్టీ కొట్టడంతో అందులోని విద్యార్థులు తలకిందుల య్యారు. ఈ సమయంలో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. కొంత మందికి చిన్నపాటి గాయాలయ్యాయి. సమీప వ్యవసాయ పొలాల్లో పొలం పనులు చేసుకుంటున్న వారు ఘటనా స్థలికి చేరుకొని విద్యార్థులను బయటకు లాగారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్వల్ప గాయాలైన తమ పిల్లలను ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించుకున్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా నిత్యం ఎక్కడో ఒకచోట ఇలాంటి ప్రమాదాలు జరుగుతూ అభంశుభం ఎరుగని చిన్నారులు అసువులు బాసుతున్న ఘటనలు మనం చూస్తున్నాం.

యాజమాన్యం తలబిరుసు సమాధానం: స్కూలు వ్యాను ప్రమాద ఘటనపై జీవనజ్యోతి పాఠశాల ప్రతినిధిని ప్రశ్నించగా ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు కాలేదు కదా అంటూ సమాదానం చెప్పడం గమనార్హం. మరోవైపు స్కూలు వ్యాను బోల్త పడిన ఘటన తెలిసినప్పటికీ మండలస్థాయి అధికారులు ఎవరూ స్పందించకపోవడం విశేషం. పాఠశాల యాజమాన్యంపై అధికారులు చట్టపర చర్యలు తీసుకోవాలని ఓవైపు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయండి: కలెక్టరు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయాలని కలెక్టరు విజయరామరాజు అధికారులకు సూచించారు. స్థానిక ఆర్‌అండ్ బి అతిధి గృహంలో మంగళవారం ఆయన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనులు, శిల్పా రామం, హార్టికల్చర్, అగ్రికల్చర్ కళాశాల లోని వసతులు, , షాపింగ్ కాంప్లెక్స్, నారాయణ గురుకుల తదితర పనుల పురో గతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోపి అబివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బయమ్మతోట సచివాలయ పరిధిలోని నివేదిత పాఠశాల, కచేరివీధి, ఆకులవీధి తదితర ప్రాంతాల ల్లో మంగళ వారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే పరమావదిగా ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. ఎంతో అభివృద్ధికి కృషి చేసిన సీఎం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు మనందరం అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు ఖాదర్‌బాషా, కాంతమ్మ, కోడి రమణ, పార్న పల్లె కిశోర్, సిద్దయ్య, డానియల్, జెఎస్ఎస్ కన్వీనరు చంద్ర మౌళి, వైసీఈ నాయకులు కడియాల లక్ష్మినారాయణ, ఎరా రాములు, గూడూరు గురుప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అక్రమ కేసులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ఎక్కడ చూసినా తెలుగు దేశం పార్టీ జనసేన పార్టీ నాయ కులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తూ రాష్ట్రంలో జగన్ అరాచకాలు సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పులిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేని కేసులో మా నాయకుడు చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మా ర్గ చర్య అని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పండిన చివరికి న్యాయమే గెలుస్తుందని అన్నారు. న్యాయస్థానం లో చంద్ర బాబుకు బెయిల్ వస్తుందని ఆశిస్తున్న అన్నారు. ఎన్నికలు సమీపి స్తున్న నేపథ్యంలో సిఎం జగన్ ఓటమి భయం తో చంద్రబాబు ను జైలులో పెట్టించారని అన్నారు. రాష్ట్రం లో అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నేతల అక్రమ అరెస్టులు చేయిస్తున్న వైసీపీ ప్రభుత్వం. అరెస్టులకు భయ పడే ప్రసక్తే లేదని ప్రతి కార్యకర్త ఒక సైని కుడిలా నిలబడతారని అన్నారు. వైసీపీ కి రానున్న ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదన్నారు. బ్రిటిష్ వాళ్ళ పరిపాలన జగన్ పరిపాలన తేడా లేకుండా ఉందన్నారు పౌరుషం ఉంటే తగ్గాఫగా నువ్వా నేనా అంటూ ప్రజలే కెళ్ళి అభివృద్ధిని చూసి ఓట్లు అడగాలని కానీ ఇటువంటి రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

21వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపం లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో వద్ద 21వ రోజు రిలే నిరాహార దీక్ష లో తెలుగుదేశం ఆరుమండలాల నాయకులు ఇంచార్జ్ లు భూత్ ఇన్చార్జిలో క్లస్టర్లు యూనిట్ నెంబర్లు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. బాబు గారికి తోడుగా మేము సైతం అంటూ నినాదాలు చేశారు. ఈ రిలే నిరాహార దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపేందుకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుపుత్తా నరసింహా రెడ్డి హాజరయ్యారు. 20 24 రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నాయకులు క్లస్టర్ బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

బోసిపోయిన అంగన్వాడి స్కూల్

విశాలాంధ్ర-సిద్ధవటం: సిద్ధవటం మండలం పి కొత్తపల్లి అంగన్వాడి స్కూల్లో నేడు మంగళవారం విధులు నిర్వహిస్తున్న టీచర్ విజ య,, ప్రీస్కూల్ పిల్లలు ఒకరు మాత్రమే ఉండడం చర్చనీయంగా మారింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి స్కూల్ పై బలోపేతం చేస్తున్నాము అన్ని వసతులు సమకూర్చా ము .పబ్లిసిటీ తప్ప అనుకున్న స్థాయిలో ప్రీస్కూల్ పిల్లలు రావడం లేదు. ఇందుకు నిదర్శనంకి కొత్తపల్లి అంగన్వాస్ స్కూల్ నందు ఎవరూ లేని పరిస్థితి మీడియాతో అంగన్వాడి స్కూల్ టీచర్ విజయ మాట్లాడుతూ మా స్కూల్ నందు ఉన్న పిల్లలు కండ్లు కలకడ తో ఎవరూ రాలేదని ప్రతిరోజు 6 మంది వస్తారని తెలియజేశారు. స్కూల్ నందు విధులు నిర్వహిస్తున్న ఆయా కూడా రాలేదని ఆమెకు కూడా హెల్త్ బాగాలేదని అంగన్వాడి స్కూల్ విజయ తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలు ఖర్చుపెట్టి భవనాలు సమకూర్చిన అనుకున్న స్థాయిలో బలోపేతం కావడం లేదు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

జీవితంపై విరక్తితో రైతు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -మదనపల్లి: భార్యలేని జీవితం తనకు వద్దనుకున్నాడు. దానికి తోడు ఒంటరితనం పట్టివేదిస్తునడంతో జీవితంపై విరక్తి చెందాడు. తన వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ములకలచెరువు మండలం సమీపంలో జరిగిన ఘటనపై పోలీసులు బాధితుని కుటుంబీకుల కథనం మేరకు.. సత్యసాయి జిల్లా తనకల్లుకు చెందిన శంకర్ రెడ్డి భార్య లక్ష్మీదేవి రెండు నెలల క్రితం మృతి చెందింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్న శంకర్ రెడ్డి ఒంటరి జీవితం పై విరక్తి చెందాడు. భార్య లేని జీవితాన్ని ఊహించుకోలేక జీవితంపై విరక్తి చెంది ములకలచెరువు సమీపానికి వెళ్లి తన వ్యవసాయ పొలాల వద్ద విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి బాధితుని చికిత్స నిమిత్తం ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం అక్కడి నుంచి అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే 108 వాహనంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఈ నెల (అక్టోబర్) 10లోగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి మార్కెట్ యార్డులో గల ఈవీఎం గోడౌనులో... బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ పనితీరుపై జరుగుతున్న యాక్సప్టెన్సీ టెస్ట్ విధానాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు... ఈవీఎంల పనితీరును పరిశీలించడానికి బెల్ కంపెనీ నుంచి ఇంజనీర్లు రావడం జరిగింది అన్నారు. వారి ఆధ్వర్యంలో ఎలాంటి తప్పులు జరగకుండా యాక్సప్టెన్సీ టెస్ట్ పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాకు మొత్తం 4444 బ్యాలెట్ యూనిట్లు (బియూలు), 3950 కంట్రోల్ యూనిట్లు, 4850 వివి ప్యాట్స్ రావడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు ఎన్ని యూనిట్లు పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ ప్రశ్నించగా... మొత్తం 1440 బియులు, సియూలను పరీక్షించడం జరిగిందని రెవిన్యూ అధికారులు కలెక్టరుకు వివరించారు. ఈనెల 10 లోపు తప్పనిసరిగా మిగిలిన అన్ని యూనిట్లను జాగ్రత్తగా తనిఖీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే వివి ప్యాట్లను ఈనెల 12 లోపు యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయుటకు ఎన్నికల కమిషన్ గడువు ఇచ్చిందని ఆలోపు వాటి తనిఖీ కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఈవీఎం గోడౌన్ బయట ఫెన్సింగ్ నిర్మాణం, ఈవియం సెక్యూరిటీ గార్డ్ లు ఉండడానికి రూము నిర్మాణం తదితర అంశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, తాసిల్దార్ ప్రేమంత కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కృష్ణమోహన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

విశాలాంధ్ర -రామసముద్రం: జగనన్న సురక్ష పేద ప్రజలకు వరమని చొక్కాడ్లపల్లి సర్పంచ్ రుక్మిణమ్మ ఎంపీపీ కుసుమ కుమారి తెలిపారు మంగళవారం మండలంలోని చొక్కాడ్లపల్లి ఎంపీపీ స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకు వైద్య సేవలను తీసుకొచ్చేందుకు ఈ పథకం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు సేవ చేసేందుకు ప్రవేశపెట్టిందని కొనియాడారు అన్ని రకాల వైద్య సేవలు ఈ శిబిరంలో వైద్యులు అందిస్తారని చెప్పారు ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి డాక్టర్ లీలా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండూరు కృష్ణారెడ్డి కన్వీనర్ నంద కుమార్ రెడ్డి కనగాని గెవ్వన్న రాధాకృష్ణారెడ్డి నారాయణస్వామి శివ కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణ జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-రామాపురం: ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ లక్ష్యమని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెట్టాడని మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ రెడ్డి అన్నారు.మండలంలోని గువ్వల చెరువు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వాటి ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసోపేత కార్యక్రమాలను చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్ కుమార్, జడ్పిటిసి సభ్యుడు వెంకటరమణ , మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి హైదర్ వలీ, ఎస్సై కొండారెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ మౌలా సభ్యులు, వైసిపి నాయకులు శివయ్య పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో ఉచిత కంటి అద్దాలు

విశాలాంధ్ర -మదనపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష మండలంలోని నడిమి కండ్రిక లో మంగళవారం ఆర్ బి కే చైర్మన్ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామములోని 391 మందికి పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులను గుర్తించి మెడిసిన్ అందించారు కంటి చూపుకు ఉచిత కంటి అద్దాలను అందించారు. డాక్టర్ రవీంద్ర నాయక్ పీలేరు మరియు మదనపల్లి డాక్టర్లు ప్రజలకు ఆరోగ్యకరమైన సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూపరిండెంట్ నాగ శివారెడ్డి ఈ ఓ ఆర్ డీ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన జాహీర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఈ నెల 26 తేది నుంచి 30 వరకు గోవా లో హెూరా హెూరీగా జరిగిన ఫిట్ ఇండియా నేషనల్ యూత్ టైక్వోండా గేమ్స్ లో అదర్శ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో 5 తరగతి చదువుతున్న సయ్యద్ అహమ్మద్ జాహీర్‌గోల్డ్ మెడల్ సాదించి సత్తా చాటారు. ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు హస్తి రవిశంకర్ రాజు వద్ద అద్భుతమైన శిక్షణ పొంది రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాదించాడు.గోల్డ్ మెడల్ సాదించిన జాహీర్ ను మంగళవారం ఉదయం ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ వద్ద ఎస్జీఎఫ్ సెక్రెటరీ సి.శారద,ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు హస్తి రవిశంకర్ రాజు అభినందించారు. జాహీర్ తల్లిదండ్రులు సయ్యద్ మెహతాజ్ బేగం, మహమ్మద్ జిక్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మేకల కాపరిపై తేనెటీగల దాడి

విశాలాంధ్ర -మదనపల్లి: మేకల కాపరి పై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న సంఘటన బోయకొండ సమీపంలో మంగళవారం జరిగింది. ఘటనపై బాధితుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌడేపల్లి మండలం దిగువ పల్లి పంచాయతీ, అక్కినేపల్లికి చెందిన వై చిన్న రెడ్డప్ప (65), రోజు మాదిరిగానే బోయకొండ అడవికి మేకల తోలుకొని మేత కోసం వెళ్ళాడు. మేకలు మేపుతుండగా అడివిలో ఉన్న పెద్ద తేనెటీగలు ఒక్కసారిగా మేకల కాపరి చిన్న రెడ్డప్ప పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బాధితుడు వెంటనే కుటుంబ సభ్యులకు తన దగ్గర ఉన్న ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో వారు అడవికి చేరుకుని బాధితుల్ని ఇంటికి తీసుకువచ్చి 108 సాయంతో చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించినప్పటికీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో, పరిస్థితి విషమించిందని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వెంటనే అతని తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు.

మహనీయుల ఆశయ సాధనే బహుజనసేన లక్ష్యం

విశాలాంధ్ర -మదనపల్లి: దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక పరిణామాలకు, మూల కారణం కుల వ్యవస్థని... కులాల యొక్క జాడ్యాన్ని రూపుమాపడానికి బుద్ధుడు పూలే పెరియార్, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్,, వంటి మహనీయులు ఎందరో త్యాగాల కారణంగా... దేశం ఈ స్థితిలో ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఇప్పుడున్న పరిస్థితులలో అంబేద్కర్ పూలే పెరియార్ మార్గము అనివార్యమని అందుకు కంకణ బద్దులై యువత తారతమ్యం లేకుండా కృషి చేయాలని దేశ రాజకీయాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని వీరు హెచ్చరించారు. బహుజన సేన పై మహనీయుల ఆశయ సాధన లక్ష్యంగా పనిచేస్తుందని నీలి జెండాపై తెల్లని అశోక చక్ర జెండా ఎగరాలని భారతదేశానికి మళ్లీ అశోకుని రాజ్యం రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజనసేన రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆనంద్, మైనార్టీ నాయకులు కరీముల్లా సార్ గారు, రెడ్డి సంఘం గిరిధర్ రెడ్డి , వాల్మీకి సంఘం పులి శీన గారు, యాదవ సంఘం రాఘవేంద్ర యాదవ్, ప్రజా ఉద్యమకారుడు నాగి,కోనా భాస్కర్, విద్యార్థి ఉద్యమకారుడు ఉత్తన్న, రాయలసీమ విద్యార్థి వేదిక లక్ష్మీపతి, బహుజనసేన నాయకులు రూపక్ నాయక్, నవీన్ నాయక్, నరేష్ కొరియోగ్రాఫర్,నజీర్, చెన్న, వెంకీ, నరేష్, వినోద్, చిచ్చా, చరణ్, నవీన్ నాను, తదితరు ఈ కార్యక్రమంలో పాల్గొని బహుజన సేన కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేశారు.

అంకాలమ్మ ఆలయానికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర-పీలేరు: మండలంలోని వేపులబైలు పంచాయతీ వైసిపి నాయకులు మాజీ ఎంపిటిసి గాయం నాగభూషణం రెడ్డి కుమార్తె గాయం నందు ప్రియ రెడ్డి తన మొదటి నెల జీతం శ్రీ అంకాలమ్మ ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా మంగళవారం దాత నందు ప్రియ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన మొదటి నెల జీతం విరాళంగా ఇస్తానని మొక్కుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తన మొదటి నెల జీతం రూ. 50 వేలను అమ్మవారి గుడికి, అలాగే ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి పదివేల రూపాయలను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ మొక్కు తీర్చుకోవడం చాలా సంతోషం వుందని వ్యక్తం చేశారు. దాత తండ్రి గాయం నాగభూషణం రెడ్డి, గాయం కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు గాయం కృష్ణారెడ్డి, గాయం వెంకటరామిరెడ్డి లు పాల్గొన్నారు.

వినయ్ కుమార్‌కు గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారం

విశాలాంధ్ర-రాయచోటి: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి చేతులమీదుగా రాయచోటి కి చెందిన వినయ్ కుమార్ జాతీయస్థాయి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్ నందు శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ రాజన్న సిరిసిల్ల వారు ఘనంగా నిర్వహించిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి వేడుకలలో భాగంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ తన చిన్నతనం నుంచే సామాజిక సేవా కార్యక్రమాల పట్ల మక్కువ పెంచుకుని ఎన్నో కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. గత 6 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు, శిబిరాలు, మెడికల్ క్యాంప్ లు, అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు, కంటి పరీక్షలు, విస్తృతంగా చెట్లు నాటడం లాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను జాతీయస్థాయి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ పురస్కారాన్ని అందించినట్లు వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురి నుంచి అభినందనలు వస్తున్నట్లు తెలిపారు.

వైయస్ఆర్ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలి: సీపీఐ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి మునిసిపల్ రెండవ వార్డు వైయస్ఆర్ కాలనీ లో మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ వైయస్ఆర్ కాలని నల్లగుట్ట జండా మాను ప్రాంతంలో 30 కుటుంబాలు 25 సంవత్సరాలుగా నివసిస్తున్నారని ఈ కాలనికి పోవడానికి కనీసం ఇప్పటికి కూడా దారి లేదన్నారు. కాలని వాసులకు ప్రమాదవశాత్తూ ఏమైన జరిగిన కనీసం అంబులెన్స్ కూడ రాలేదన్నారు. కాలిని వాసులకు త్రాగడానికి నీరుకూడ లేదన్నారు,వాటర్ ట్యాంక్ తో నీటిని తోలుకోవాలన్న వాటర్ ట్యాంక్ కూడా ఈ ప్రాంతానికి రాదన్నారు. కరెంట్ లేకపోవడం వల్ల అర్ధరాత్రి పాములు ఇళ్లల్లోకి వస్తాయని అన్నారు. ఈ కాలని సమస్య లు పరిష్కరించాలని మునిసిపల్ చెర్మేన్,డిఇ గారిని కలిసి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరుమల,సూరి,మౌళలిబాషా, జలీల్ భాష, మల్లికార్జున, కాలని వాసులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు కిషోర్

విశాలాంధ్ర-పీలేరు:- పార్టీలను పక్కన పెడితే వ్యక్తిగతంగా నల్లారి కుటుంబం దగ్గరికి వెళ్లి తమకు న్యాయం చేయాలని ఆశ్రయిస్తే వారికి భరోసా ఇవ్వడమే కాకుండా అండగా నిలుస్తూ న్యాయం చేసే మనసున్న మారాజు నల్లారి కిషోరన్నని టిడిపి శ్రేణులు ఉద్ఘాటించారు. పుంగనూరు, అంగళ్లులో జరిగిన అక్రమ కేసుల్లో తొలుత హైకోర్టు తర్వాత సుప్రీంకోర్టులో తమకు న్యాయం గెలిచిందన్న సంతోషాలను వెలిబుస్తూ టిడిపి శ్రేణులు పీలేరులో భారీగా బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం, న్యాయం ఇదే నల్లారి కుటుంబ అభిమతమని టిడిపి శ్రేణులు ఉద్ఘాటించారు. నల్లారి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు,అభిమానులకు కిషోరన్న భరోసా ఇచ్చి వారికీ అండగా ఉన్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా పుంగనూరు, అంగళ్ళు అల్లర్ల అక్రమ కేసుల్లో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి నమ్ముకున్న టిడిపి శ్రేణులు, కార్యకర్తలకు వైకాపా అక్రమ కేసులు పెట్టిన ఆ టిడిపి నాయకులకు కార్యకర్తలకు 15 రోజులపాటు అరెస్టు చేయకుండా వైకాపా నాయకులు ఆపిన,తమకు భయభ్రాంతులకు గురిచేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని అనుకున్నారని అయితే ఆరు నూరైనా నూరు ఆరైనా సునామీ వచ్చినా, ప్రళయం వచ్చిన తామంతా నల్లారి కిషోర్ వెంటే ఉంటామని, వైసీపీ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెంటే ఉంటామని ఉండడంతో వారిపై కేసులను కట్టడంతో అజ్ఞాతంలోకి వెళ్లి న్యాయం కోసం ఎదురు చూశామని,దీంతో చివరకు న్యాయమే గెలిచిందని టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

నిరుపేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం

విశాలాంధ్ర -సుండుపల్లె : రెడ్డివారిపల్లి గ్రామ సచివాలయ పరిధి లోని ప్రజలకు ఆరోగ్య సురక్షను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ %వీ%. రామస్వామి రెడ్డి ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాం రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగల జరపాలని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిరుపేద ,పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి అన్ని ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్యం చేయదానికి ప్రవేశపెట్టారని అన్నారు.వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవారికి గుర్తించి అలాంటి వారిని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు వచ్చేలా చూడాలని అన్నారు ప్రభుత్వ డాక్టర్ల చేత వారికి చికిత్స చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ నాయక్, సమీరా బాను, హాసన్ వలి, వైస్ ఎంపీపీ బాలచంద్ర రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,మాజీ కో ఆప్షన్ నెంబర్ ఇర్ఫాన్,మండల సోషల్ మీడియా కోకన్వీనర్ వినోద్ నాయక్, మరియు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్: ఆర్డీఓ

విశాలాంధ్ర - రాజంపేట: క్రీడల వలన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆర్డిఓ రామకృష్ణారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 29, 30 తేదీలలో గోవాలో నిర్వహించిన జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో రాజంపేట విద్యుత్ నగర్ కు చెందిన బి.చిన్నయ్య కుమారుడు సాయి పవన్ సబ్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డిఓ రామకృష్ణారెడ్డి చేతులమీదుగా సాయి పవన్ కు స్వర్ణ పతకం, సర్టిఫికెట్టును అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ క్రీడల వలన శారీరక, మానసిక ఆరోగ్యం లభించడంతో పాటు విద్య, ఉపాధి నందు క్రీడా కోటా ద్వారా మెరుగైన అవకాశాలు ఉంటాయని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణ విద్య కావడం చేత నేటి యువతీ, యువకులు మార్షల్ ఆర్ట్స్ నందు శిక్షణ పొందడం ఆవశ్యమని అన్నారు. జాతీయస్థాయిలో క్రీడాకారుడు పతకం సాధించడం రాజంపేటకే గర్వకారణం అని అన్నారు. ప్రత్యేక శిక్షణ అందించి తర్ఫీదునిచ్చిన ద్రోణాచార్య మార్షల్ అకాడమీ మాస్టర్ బి.సునీల్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అకాడమీ ద్వారా భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఉత్తమ క్రీడాకారులను అందించే దిశగా అకాడమీ ప్రయత్నించాలని, ఇందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు, మాస్టర్ బి.సునీల్, ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కార్యదర్శులు వెంకటేశ్వర రాజు, దుర్గయ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి చమర్తి అభినందనలు : జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించిన సాయి పవన్ ను టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యే కంగా అభినందిం చారు. ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ ఆరవ తరగతి లోనే జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నా రు. ఆ స్థాయిలో ప్రత్యేక శిక్షణ అందించిన ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ సునీల్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని, చిన్నతనంలోనే రాజంపేట ప్రాంతం గర్వించే విధంగా పతకం సాధించేందుకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. రాజంపేట ప్రాంతంలో క్రీడాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు, మాస్టర్ బి.సునీల్, ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కార్యదర్శులు వెంకటేశ్వర రాజు, దుర్గయ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే సీఎం ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని రాజం పేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు అన్నారు. మంగళవారం రాజంపేట మండల పరిధిలోని హస్తవరం గ్రామపంచాయతీ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు ముఖ్యఅతిదులు గా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు హస్త వరం మహేంద్రా రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, వైసీపీ రాజంపేట మండల అధ్యక్షులు రామ్మోహన్ నాయు డు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్ రాజు, జెడ్పిటిసి ప్రతినిధి దాసరి పెంచలయ్య, దండు గోపి, సావిత్రి చంద్రనాథ్, శివ ప్రసాద్ రెడ్డి, విజయనసిం హరాజు, వైస్ సర్పంచి నరసింహారాజు, రామ్మోహన్ రాజు, రఘుపతి రాజు, వార్డ్ మెంబర్ సుబ్బ నరసయ్య , కనకయ్య, ఆదినారాయణ రాజు, మనోహర్ రాజు, వెంకటేశ్వర్‌రాజు ,వినోద్‌రాజు పాల్గొన్నారు.

పుంగనూరు, అంగళ్ళుఅక్రమకేసుల్లో న్యాయమే గెలిచింది : జనసేన

విశాలాంధ్ర-పీలేరు: పుంగనూరు, అంగళ్ళు అక్రమ కేసుల్లో చివరకు న్యాయమే గెలిచిందని జనసేన నేత,పీలేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బెజ వాడ దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు నారా చంద్ర బాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటన భాగంగా ములకలచెరువు వద్ద ప్రాజెక్టును సందర్శించి, చిత్తూరు జిల్లాకు విచ్చేస్తున్న సమయంలో అంగళ్ళు వద్ద పీలేరు, పుంగనూరు, మదనపల్లి మరియు తంబళ్ళపల్లికి చెందిన ముఖ్య నాయ కులూ, కార్యకర్తలు భారీగా చేరుకొని చంద్ర బాబు నాయుడుకి స్వాగతం పలుకుతుండగా స్థానిక వైసీపీ నేతలు, పోలీసులు మంత్రి పెద్ది రెడ్డి ఆదేశాల మేరకు అక్కడ అక్రమ అల్లర్లు సృష్టించి దాదాపు 178 మందిపైన అక్రమ కేసులు పెట్టారు. తెలుగు దేశం నేతలు, చంద్ర బాబు నాయుడు అందరు కలిసి ఆంధ్ర రాష్ట్ర హై కోర్ట్ నందు ముందస్తు బెయిల్ కొరకు అప్లై చేసు కోగా దానిని సవాల్ చేస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వం సుప్రీమ్ కోర్ట్‌కి వెళ్లడం జరిగిందని అన్నారు. మంగళవారం నాడు ఈ కేసు విచారణ కు వచ్చింది. సుప్రీమ్ కోర్ట్ జడ్జి వాదోపవాదనలను విని హై కోర్ట్ ఇచ్చిన ముందస్తు బెయిల్ విషయం లో ఎలాంటి మార్పులు ఉండబోవని తీర్పునివ్వడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో తెలుగు దేశం నాయకులతో కలిసి పని చెసి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏలాగైనా కూల దోసి జనసేన, టీడీపీ సంయుక్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

రికార్డులు మాయం కావడంపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ప్రాంత పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారము, అత్యంత ప్రసిద్ధి చెంది భూముల విలువ అమాంతం పెరగడంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మాయమైన భూముల రికార్డుల పై విచారణ జరిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ఇక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల భూముల రికార్డులను భద్రపరిచి కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై వుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల ఆస్తులకు సంబంధించిన రికార్డులు మాయం కావడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రన్నారు. రికార్డుల విషయంలో రెవెన్యూ అధికారులు చెప్పున్న సమాధానంతో ప్రజలు విస్తుపోతున్నారన్నారు. మండల కార్యాలయంలోనే ఫైల్స్ కనబడకపోతే ప్రజలు ఆస్తులకు భద్రత ఎక్కడ అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అయన ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్నతాదికారులు దీనిపై దృష్టి పెట్టి తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాల పట్ల విచారణ జరిపి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రథమ బహుమతి గెలుచుకున్న మోడల్ స్కూల్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈ నెల 26 తేది నుంచి 30 వరకు గోవా లో హెూరా హెూరీగా జరిగిన ఫిట్ ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ టీంకు ఓవరాల్ చాంపియన్ ట్రొఫి దక్కిందని ఆంధ్రప్రదేశ్ ఫిట్ ఇండియా యూత్ గేమ్స్ అధ్యక్షులు హస్తి రవిశంకర్ రాజు మంగళవారం ఉదయం పాత్రికేయులకు తెలిపారు.ఫైనల్ లో గుజరాత్ టీం తో ప్రతిభ ప్రదర్శించి ఛాంపియన్ షిప్ ట్రొఫి ని గెలుచుకున్నారన్నారు.ఆల్ రౌండ్ గా అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం పరిధిలోని ప్రభుత్వ బాలికల మోడల్ స్కూల్ విద్యార్థిని లు ప్రథమ బహుమతి గెలుచుకున్నారన్నారు.మొత్తం 48 మంది ప్లేయర్స్ పాల్గొన్నారన్నారు. అందరిని ఎస్జీఎఫ్ సెక్రెటరీ సి.శారద అబినందించారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి
టూరిజం బోర్డ్ డైరెక్టర్ అజంతా రాణి

విశాలాంధ్ర -సుండుపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర టూరిజం డైరెక్టర్ యర్రపురెడ్డి అజంతా రాణి పేర్కొన్నారు మంగళ వారం పంచాయతీలోని సచివాలయం 3 వద్ద రెడ్డివారిపల్లి లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న టూరిజం బోర్డ్ డైరెక్టర్ అజంతా రాణి తోపాటు వైసిపి నాయకులు, శివప్రసాద్ రెడ్డి, ఎంపిడిఓ రామచంద్ర, మెడికల్ ఆఫీసర్ సునీల్ నాయక్, సెక్రెటరీ వంశీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందించిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా 2024 కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మర్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుంచి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ అన్ని పరిశీలించడం జరుగుతోందన్నారు. ఫామ్ 6, 7, 8 లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా పరిశీలన సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా షిఫ్టెడ్, జంక్ క్యారెక్టర్స్ కి సంబంధించి పరిశీలన చేస్తున్నామన్నారు.

ప్రవాసాంధ్ర భరోసా

భీమా వారీ కుటుంబాలకు ఒక భరోసా ధీమా

------ ఇలియాస్ బి.హెచ్ ------

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దుబాయ్, కారమా ప్రాంతాల్లో ఉన్న ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు చిన్న చిన్న రూమ్ లో ఉంటూ ఎడారి దేశం అయినా యూఏఈ లో తమ కుటుంబ సభ్యుల ఉజ్వల భవిష్యత్తు కొరకు చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సామాజిక కార్యకర్త తడిపట్ల మోహన్ ఆధ్వర్యంలో ఎ పి ఎన్ అర్ టి ఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్., రీజనల్ కో ఆర్డినేటర్ ప్రసన్న సోమిరెడ్డి, యూఏఈ వైకాపా కన్వీనర్ సయ్యద్ అక్రమ్ రూమ్ రూమ్ తిరిగి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ సొసైటీ అధ్యక్షులు మేడపాటి వెంకట్ సారథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిస్తున్న విధి విధానాన్ని తెలుపుతూ ప్రవాసాంధ్ర భరోసా భీమా అనౌత్యాన్ని ఆవశ్యకతను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 సం: ల కాల పరిమితి లో కేవలం 550 రూపాయలు (యూఏఈ25 ధీరమ్స్) మాత్రమే కట్టి ప్రవాసాంధ్ర భరోసా భీమా నమోదు చేసుకుంటే దురదృష్టం కొద్దీ ప్రమాదంలో మరణించిన ప్రమాదం ద్వారా శాశ్వత అంగవైకల్యం కలిగిన 10 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఎ పి ఎన్ అర్ టి ఎస్ వారు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా తక్షణమే ఇప్పిస్తుస్తుంది అన్నారు. అంతేగాక అస్వస్థకు గురైన ప్రమాదం వలన సంభవించే గాయాలకు అస్వస్థత చికిత్సకు ఆసుపత్రికి అయ్యే ఖర్చు కింద లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఎ పి ఎన్ అర్ టి ఎస్ ఇప్పిస్తుంది అన్నారు. మహిళలకు సాధారణ ప్రసూతికి 35 వేల రూపాయలు, సిజేరియన్ ఆపరేషన్ కు 50 వేల రూపాయలు వరకు చెల్లింపు. దయచేసి ప్రతి ప్రవాసాంధ్రుడు తప్పకుండా ప్రవాసాంధ్ర భరోసా భీమా నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు. ప్రమాదంలో గాయపడిన కటిక నవీన్ కుమార్ అనే యువకుడిని పరామర్శించడం జరిగింది. ప్రమాదశాత్తు కింద పడి గాయాలు అయినా కటిక నవీన్ కుమార్ ని కమిటీ సభ్యులు పరామర్శించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో యూఏఈ వైకాపా నాయకులు రవి, కుమార్, ప్రేమ్, శేఖర్, వై ఎస్ ఆర్, నీలిమ, లక్ష్మి విజయ, ప్రముఖ సామాజిక సేవకులు జి. రెడ్డయ్య రెడ్డి, శ్రీనివాస చౌదరి, సయ్యద్ నాసర్, షేక్ అబ్దుల్లా, ఎస్. జహీర్. షర్ఫుద్దీన్, మేడిద శ్యామ్, విజయ్ కుమార్ రెడ్డి, యం. సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని శ్రీ సత్య సాయి బాలికల ఉన్నత పాఠశాల నందు గ్రామ సచివాలయం- 2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పరిశీలన కార్యక్రమంలో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే పి.రవి రెడ్డి. హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబిరం నందు ఏర్పాటుచేసిన వైద్య ఐసిడిఎస్ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాలను ఆయన ముందుగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననేత జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టినజగనన్న ఆరోగ్య సురక్షరాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి. ముఖ్య లక్ష్యం అన్నారు. పౌరులందరికీ వారి ఇంటి వద్దే ఉచిత వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు అందించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష. 5 దశల్లో ఈ కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం అమలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ఐదు అంచెల్లో జరిగే ఈ కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, యువత.. ఇలా ప్రతి ఒక్కరి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా ఏర్పాటు ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల చెంతకే వైద్యం మీకు ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వైద్యం అందించడమే లక్ష్యంగా, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే ప్రభుత్వంగా, ప్రజల చెంతకే ప్రభుత్వ ఆరోగ్య యంత్రాంగం, కదిలి వస్తుందని తెలిపారు నియోజకవర్గం వ్యాప్తంగా స్పెషలిస్ట్ వైద్య అధికారులు వరకు మీ కుటుంబానికి వైద్యం అందించడానికి మీ ఊర్లోనే శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిది. గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం పొందవచ్చు అని తెలిపారు.ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదలకు మెరుగైన వైద్య సేవలు. అందిస్తారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష. ప్రవేశపెట్టారన్నారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం. అని అన్నారు అంతకుముందే నగర కమిషనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యఅధికారి నాగరాజు, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి టౌన్ కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి. డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి. నగర్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి. మహమ్మద్ సాధిక్. నగర కో-ఆపరేటర్ సభ్యులు ఫైజల్ ఇర్ఫాన్ భాష వార్డ్ కౌన్సిలర్లు. వైద్య అధికారులు సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగళ్ల అల్లర్ల కేసులోసుప్రీంకోర్టులో రాష్ట్రప్రభుత్వానికి ఎదురుదెబ్బ

నిజాయితీకి మారుపేరు కిషోర్ కుమార్ రెడ్డి

నియోజకవర్గ స్థాయిలో హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి,ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు,రాయలసీమ ప్రాంతాల్లో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం యుద్ధభేరి పేరిట చేపట్టిన కార్యక్రమంలో ఆయనకు ఘనస్వాగతం పలకడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమ కార్యకర్తలతో చంద్రబాబు నాయుడు కు పెద్దఎత్తున స్వాగతం పలకడానికి తంబళ్ల పల్లికి వెళ్లడంతో,జీర్ణించుకోలేని వైసీపీ కార్యకర్తలు అడ్డుకోవడం, టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడం లాంటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి.అక్రమంలోనే అధికారం ఉందికదా అంటూ చంద్రబాబు నాయుడు, జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,మాజీమంత్రి దేవినేని ఉమ,పలువురు టీడీపీ నాయకులపై కేసులు నమోదు చేశారు.నెలపాటు వారు అజ్ఞాతంలో ఉండి హైకోర్టులో ముందస్తు బెయిలుకు దరఖాస్తులు పెట్టుకోవడంతో వారికి ఊరట లభించింది.అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ రద్దు చేయడానికి పిటీషన్ దాఖలు చేసింది.అధికాస్త 3వ తేదీ మంగళవారం విచారణకు రావడంతో, హైకోర్టులో బెయిల్ మంజూరు చేసిన విషయంలో జోక్యం చేసుకోబోమన్న సుప్రీంకోర్టు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఎదురుదెబ్బ తగలడంతో రాష్ట్రప్రభుత్వం సందిగ్ధంలో పడింది.దీంతో పీలేరు నియోజకవర్గ పరిధిలో టీడీపీశ్రేణులు,కార్యకర్తలు, నల్లారి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆటో వాలాలా ఆశాజ్యోతి జగనన్న

ఆటో, ట్యాక్సీ కార్మికులకు అండగా నిలిచింది జగనన్న ప్రభుత్వమే : వైఎస్ఆర్ వాహన మిత్ర సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆటో వాలాలకు అండగా వైఎస్ఆర్ వాహన మిత్ర నిలుస్తుందని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలోని జిల్లా రవాణాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి దినేష్ చంద్ర అధ్యక్షతన ఐదవ విడత వైఎస్ఆర్ వాహన మిత్ర లబ్ధిదారుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు జగన్ ప్రభుత్వం ఇస్తున్న ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం చరిత్రలో ఎక్కడా లేదన్నారు. వాహన మిత్ర ద్వారా ఐదవ విడతలో రాయచోటి అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా7990 మందికి రూ 7,99,00,000 లబ్ది చేకూరిందన్నారు. ఒక రాయచోటి నియోజక వర్గ పరిధిలో 1747 మందికి రూ 1,74,70,000 లబ్ది పొందారని చెప్పారు. వాహన మిత్ర ద్వారా రాయచోటి నియోజకవర్గంలో ఐదు విడతలు మొత్తం కలిపి రూ 7,46,60,000 లబ్ది పొందడం జరిగిందన్నారు. ఆటో, ట్యాక్సీ కార్మికులు ఫిట్ నెస్, ఇన్స్యూరెన్స్ లు, మరమ్మత్తుల కోసం , రికార్డుల నిర్వహణ కోసం పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా జగన్ చూసి ఈ ఆర్థిక సహాయాన్ని ఇస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆటో వాలాల పట్ల పోలీసులు గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. త్వరలో రాయచోటి లో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ను ప్రారంభిమన్నారు. ఆటో వాలాలా ఆశాజ్యోతి సీఎం జగన్ అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

కుటుంబ సభ్యుడిలా తోడుగా ఉంటా: ఆటో కార్మికులకు కుటుంభ సభ్యుడిలా ఎల్లవేళలా తోడుగా ఉంటానని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆటో కార్మికులు క్రమశిక్షణ తో మెలగాలని, రహదారి నిబంధనలును పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం: ఆటో కార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పదివేల రూపాయలు ఇచ్చినందుకు కృతజ్ఞతగా ఆటో కార్మికులు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.. తమకు సంవత్సరానికి పది వేల రూపాయలు ఇచ్చి అండగా నిలవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చి ఐదు విడతలుగా రూ 50 వేల వంతున ఆర్థిక సహాయం అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. జై జగన్ అంటూ పెద్ద ఎత్తున ఆటోవాలాలు నినదించారు. ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ ఆటో వాలాల సమస్యలపై దయచూపి ఐదేళ్లు వరుసగా వైఎస్ఆర్ వాహన మిత్ర ద్వారా ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు అనీల్ కుమార్, సుబ్బరాయుడు, అజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఆసీఫ్ అలీ ఖాన్, గౌస్ ఖాన్, అల్తాఫ్, ఫయాజ్ అహమ్మద్ , జయన్న నాయక్, భాస్కర్, జానం రవీంద్ర యాదవ్ , అన్నా సలీం, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుళ్లు, పెద్దఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బాబుకు ఓటెయ్యండి రాష్ట్రాన్ని కాపాడండి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీకి ఓటేసి రాష్ట్రాన్ని కాపాడాలంటూ తెలుగుదేశం పార్టీ పొలిట్ బీరు సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవి రెడ్డిలు స్థానికులను కోరారు. ఈ మేరకు మంగళవారం 29వ డివిజన్ ఇంచార్జ్ జియావుద్దీన్ సయ్యద్ మహమ్మద్ ఆధ్వర్యంలో 29వ డివిజన్లో ప్రాంతాల్లో తిరిగి ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి మూడు రాజధానుల పేరుతో ప్రాంతాలవారీగా వేరు చేస్తూ ఏటువంటి అభివృద్ధికి నోచుకోకుండా ఆంధ్రప్రదేశ్ వెనక పడిందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి ఎలా చేయాలని ఆలోచనతో అమరావతిలో రాజధానిని ఏర్పాటు చేసి అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎన్నికలు జరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయ్యారని అప్పటినుండి రాష్ట్రం కక్షపూరిత రాజకీయాలతో రగిలిపోతుందన్నారు. వీటికి చరమగీతం పడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును తీసుకురావలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, పీరయ్య, 19వ డివిజన్ ఇంచార్జ్ రామలక్ష్మ, సానపురెడ్డి రవి శంకర్ రెడ్డి, మాసాపేట శివ, నటరాజ్, అమర్నాథ్ రెడ్డి, 28వ డివిజన్ నాయకులు రాఘవ, రెడ్డయ్య యాదవ్, సుబ్బ రాయుడు, అర్జున్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, సయ్యద్, నాయబ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దేశవ్యాప్త బ్లాక్ డే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఉత్తర ప్రదేశ్ లోని లక్కింపూర్ కేరిలో, గత రెండు సంవత్సరాల క్రితం రైతులపై జరిగిన హింసకాండ కు నిరసనగా, రైతు మరియు కార్మిక సంఘాల నేతృత్వంలో నేడు దేశవ్యాప్తంగా బ్లాక్ డేగా ప్రకటించి నిరసన వ్యక్తం చేశాయి. అందులో భాగంగానే నేడు రాయచోటి పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల రైతు మరియు కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశాయి. ఈ నిరసన కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ... కేంద్రంలో ఏర్పాటైన బిజెపి ప్రభుత్వం 2020లో వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా రైతుల దివాలా తీసే పరిస్థితులు ఉన్నాయని, ఇది రైతుల మేలుకోరే చట్టం కాదని, కేవలం దేశంలోని కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పడానికి అనుకూలమైన చట్టాలని, చట్టాల అమలు నిరసిస్తూ ఉత్తర ప్రదేశ్ లోని లకుంపూర్ కేరిలో రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తున్న రైతుల మీదకు, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కొడుకు ఆశీస్ మిశ్రా కారుతో దూసుకెళ్లడం జరిగిందని తెలిపారు, కారణంగా నలుగురు రైతులు ఇద్దరు బీజేపీ కార్యకర్తలు ఓ పత్రిక విలేఖరి వాహన చోదకుడు మొత్తం ఎనిమిది మంది దుర్ఘటనలో మరణించడం జరిగిందని తెలిపారు .ఈ ఘటనను నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పార్టీలు ,రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగడంతో మోడీ సర్కార్ దిగివచ్చి వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేయబోమని ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నం చేయలేదని ఎందుకుగాను రైతు కార్మిక సంఘాల నేతృత్వంలో నేడు దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించాలని నిర్ణయించిన మేరకు అన్నమయ్య జిల్లా కేంద్రం అయినటువంటి రాయచోటి పట్టణంలో వామపక్ష పార్టీలు అనుబంధ రైతు కార్మిక మరియు ఇతర ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్ ,ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు రామానుజులు ,ఏఐటియుసి నగర కార్యదర్శి పుల్లయ్య ,మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ నాయకులు బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

సత్యమే గెలుస్తుంది... సైకో పాలన ముగుస్తుంది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో సైకో పాలనకు రోజులు దగ్గర పడ్డాయని చంద్రబాబు పక్షాన సత్యమే గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి గారు అన్నారు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలు 21వ రోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేయగానే తానే మరల ముఖ్యమంత్రి అవుతానని ఆనందంలో ఉన్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు గారి అరెస్టుతో జగన్ రెడ్డి ప్రజల్లో చేతగాని ముఖ్యమంత్రిగా మిగిలిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రం లో వైసీపీ ఆగడాలకు అడ్డులేకుండా పోయిందని,ఎవరు ప్రశ్నిస్తే వారి పై అక్రమ కేసులు నమోదు చేపించడం ఫ్యాషన్ అయిపోయిందని అన్నారు .వైసీపీ పెట్టించే అక్రమ కేసులకు ఎవరు బయపడరని ఎదురొడ్డి నిలబడతారు అని అన్నారు రాబోయే ఎన్నికలలో ప్రజల దగ్గరకు ఏవిధంగా వెళతారని ఆయన అన్నారు అభివృద్ధి అనేది మరచిన వైసీపీ కి ఓటు అడిగే హక్కు లేదన్నారు ఈ కార్యక్రమం లో రాయచోటి నియోజక వర్గంలో ని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తాళాలు కొడుతూ నిరసన తెలియజేశారు, అంతేకాక ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజుల ఖాదర్ భాషా , వతన్ నిస్సార్ , మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి గారు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి చిన్న రెడ్డి యాదవ్ ఉమాపతి రెడ్డి ఎన్ సహదేవరెడ్డి సుబ్బయ్య నాయుడు సుబహాన్ రామకృష్ణ గౌడ్ జగిలి సుబ్బరాయుడు ఎన్ వెంకట్రామిరెడ్డి భవనం వెంకటరామిరెడ్డి నాగవసిరెడ్డి జయరామిరెడ్డి లక్ష్మిరెడ్డి గంగయ్య చాంద్ బాషా వలి భాష ఈశ్వరయ్య సుబ్బయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నూతన పెన్షన్ల పంపిణీలో ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటి: నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి ఆవుల నాగశ్రీ అధ్యక్షతన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్అందిస్తుండడంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి అవ్వాతాతలు, వితంతువులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గానికి 2271 నూతనపెన్షన్లు మంజూరు కాగా అందులో సంబేపల్లె మండలానికి 340 పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. నూతన పెన్షన్లతో కలిపి సంబేపల్లె మండలంలోనే 5538 పెన్షన్లు పంపిణీ అవుతున్నాయన్నారు. గతంలో కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే ఎవరైనా చనిపోతేనే వచ్చేదన్నారు. జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను పల్లెలకు వెళ్లినప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో పెన్షన్ల కోసం నెలకు రూ 400 కోట్లను మాత్రమే ఖర్చు చేసే వారన్నారు ఎంపీపీ ఆవుల నాగ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచులు చిదంబ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి గొల్ల రమేష్ రెడ్డి వడ్డే వెంకటరమణారెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఎంపిడిఓ నరసింహులు, తహసీల్దార్ మహేశ్వరి భాయి, వైస్ ఎంపిపి పొత్తూరు రవీంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, నియోజక వర్గ బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, జె సి ఎస్ కో కన్వీనర్ అమరనాథ రెడ్డి, సర్పంచులు అంచల రామచంద్ర,హసీనా నూర్ మోహన్, అమరనాథ రెడ్డి,రఘునాథ రెడ్డి,దండు నాగభూషన్ రెడ్డి,వెంకట రమణ నాయక్,పాల వెంకట రమణ నాయుడు , యువరాజు నాయుడు, , ఎంపిటిసి లు భద్రయ్య, శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మి,రామరాజు, రఘు, మీసాల ఆంజనేయులు, నాయకులు వసంతు శ్రీనివాసులు రెడ్డి, వంగిమల్ల వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, వాయల్పాటి ఆనంద రెడ్డి,కిషోర్ రెడ్డి,కాకులపల్లె రమణారెడ్డి,గొల్లపల్లె సుబ్బారెడ్డి,మాజీ ఎంపిటిసి శివయ్య,మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ,తిరుపాల్ నాయక్,ఆర్ ఎంపీ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకలి తీర్చడంలో ఆత్మసంతృప్తి

పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: నిరుపేదల ఆకలి తీర్చడంలో ఆత్మ సంతృప్తి కలుగుతుందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు మంగళవారం వాల్మీకి పురంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద సాయి నారాయణ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ దీనులకు, వికలాంగులకు ,అన్నార్తులకు ఇక్కడ ఆకలితో వచ్చే ప్రతి మనిషికి ప్రతిరోజు అన్న ప్రసాదం పెట్టడమే సాయి నారాయణ సేవ ట్రస్ట్ ధ్యేయమని అన్నారు, 17,5,2021 నా ప్రారంభమైన నిత్య అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిర్విఘ్నంగా కొనసాగుతోందని దాతలు అందిస్తున్న సహకారం మరువలేమని ఆయన అన్నారు .అలాగే ప్రతిరోజు సాయంత్రం పాలు బ్రెడ్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు . ప్రతిరోజు నిత్యాన్నదాన కార్యక్రమంలో సేవలు అందిస్తూ క్రమం తప్పకుండా పాల్గొంటూ కార్యక్రమం నిర్విఘ్నంగా చేస్తున్న సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు భజన కార్యక్రమం తోపాటు ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో పివిసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జెకె కృష్ణమూర్తి, వైకాపా సీనియర్ నాయకులు చింతల ఆనందరెడ్డి ,ఆర్ బి కే చైర్మన్ నీళ్ల భాస్కర ,సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, నాయకు లు శంకరాచారి, కార్యనిర్వాహక సభ్యులు, పార్టీ నాయకులు ,సీనియర్ సిటిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.